ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
సోమవారం 26 ఆగస్టు 2024

ఆకాశంలో హరివిల్లు

▸ కనువిందు చేసిన ఇంద్రధనస్సు

చినుకులు కురిసిన వెంటనే ఆకాశంలో ఇంద్రధనస్సు మెరిసింది. ఒక్కసారిగా ఆకాశం నుంచి నేల మీదకు వంగిన హరివిల్లు చూపరులను ఆకర్షించింది. ఈ హరివిల్లు చౌదరిగూడ మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం కనిపించింది.

చౌదరిగూడ, ఆగస్టు 25



పచ్చదనంతో సాగుమళ్లు



ఇటీవల కురిసిన వర్షాలకు యాచారం మండలం నానక్‌నగర్ గ్రామంలో రైతులు పొలాలను దున్ని వరి నాట్లు వేశారు. దీంతో చెరువు ఆయకట్టు కింద కనుచూపు మేరలో పొలాలు పచ్చదనంతో కనువిందు చేస్తున్నాయి. ఆ దారిన వచ్చి పోయే వారు ఈ పొలాలను చూసి ముగ్ధులవుతున్నారు. కాగా, ఈ పొలాలు బోరుబావుల సాయంతో నే సాగు చేశామని ఆ రైతులు చెప్పడం గమనార్హం.

రోడ్లకు త్వరలో మరమ్మతులు



వెంకటాపూర్ రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

మొయినాబాద్, ఆగస్టు 25: దెబ్బతిన్న రోడ్లకు త్వరలో మరమ్మతులు చేపడుతామని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. రోడ్లు, భవనల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మొయినాబాద్ మండల పరిధిలో చందానగర్ నుంచి వెంకటాపూర్ వరకు 16 కి.మీ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లను ఆర్‌అండ్‌బీ నిధులతో మరమ్మతు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో జేఈ చంద్రశేఖర్, పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలి



కొండకల్ తండాలో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

శంకర్‌పల్లి, ఆగస్టు 25: గిరిజనుల(అసైన్డ్) భూములను ఆక్రమించిన అపర్ణ వెంచర్ యాజమాన్యంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ చేవేళ్ల అసెంబ్లీ కన్వీనర్ కొలను ప్రతాప్‌రెడ్డి, కొండాకల్ మాజీ ఎంపీటీసీ బద్దం సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొండకల్ తండాలో ఆదివారం వారు స్థానిక గిరిజనులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ మీర్‌సాబ్ కుంట, వల్లభస్వామి కుంట, బిలా ధాఖలా భూములు, గిరిజనుల భూములను అపర్ణ కన్‌స్ట్రక్షన్ యాజమాన్యం ఆక్రమించిందని ఆరోపించారు. వారి ఆగడాలను ప్రశ్నిస్తే రౌడీలు, గుండాలు, బౌన్సర్‌లు, ఇతర జిల్లాకు చెందిన వారిని తీసుకొచ్చి గ్రామస్తులపైకి ఉసిగొల్పి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీరికి తోడు భూస్వామి విక్రంరెడ్డి ఆగడాల నుంచి సైతం గ్రామస్తులను రక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారి నుంచి గ్రామస్తులకు రక్షణ కల్పించి, పోలీసు కేసుల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తండావాసులు రాథోడ్ శంకర్ నాయక్, రాథోడ్ రవి నాయక్, రాథోడ్ బాబు, రాథోడ్ చందర్ నాయక్, పత్లావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

మోకిల.. కళకళ!

పారిశుధ్య నిర్వహణలో ఆదర్శం



పచ్చదనంతో నిండిన పల్లె ప్రకృతి వనం

▸ ఎటూ చూసినా పచ్చదనం.. సుందరమైన రోడ్లు
▸ చెత్తతో కంపోస్టు ఎరువు తయారీ
▸ ప్రకృతి వనాలు, విల్లాల్లో మొక్కల పెంపకానికి వినియోగం
▸ గండిపేట సొసైటీ సహకారంతో ముందుకు
▸ హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

ఎటూ చూసినా పచ్చదనం.. సుందరమైన రోడ్లు.. ఏ రోజుకు ఆ రోజు ఇళ్ల నుంచి చెత్త సేకరణలో ఆదర్శం. సేకరించిన చెత్తను అలా వదిలేయకుండా డంపింగ్ యార్డుకు తరలించి రీసైక్లింగ్ చేస్తూ కంపోస్టు ఎరువుగా మారుస్తున్నారు. ఆ ఎరువును పల్లె ప్రకృతి వనం, విల్లాలు, అపార్టుమెంట్లు, ఇళ్లలోని మొక్కలు, కూరగాయలు, గార్డెన్ల పెంపకానికి ఉచితంగా అందజేస్తున్నారు. మిగిలిన ఎరువును రైతులకు ఉచితంగా అందజేస్తూ వారికి సహకారం అందిస్తున్నారు. జిల్లాలోనే పారిశుధ్య నిర్వహణలో కొత్త ట్రెండ్‌ను సెట్‌చేసిన శంకర్‌పల్లి మండలంలోని మోకిల గ్రామంపై ప్రత్యేక కథనం.

శంకర్‌పలి, ఆగస్టు 25: పారిశుధ్య నిర్వహణలో మోకిల గ్రామం ఆదర్శంగా నిలుస్తోంది. నిత్యం ప్రతీ ఇంటి నుంచి సేకరించిన చెత్తను ట్రాక్టర్లలో డంపింగ్ యార్డుకు తరలిస్తూ కంపోస్టు ఎరువును తయారు చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు రెండేళ్ల క్రితం గోతులు తీసిన ఎకరా భూమిని డంపింగ్ యార్డు కోసం కేటాయించారు. కాగా, మోకిల పంచాయతీ వారు రూ.39.12లక్షలతో గోతుల్లో మట్టి పూడ్చి, ప్రహరీ, షెడ్డు నిర్మాణం చేపట్టింది. అలాగే రూర్బన్ నిధులు రూ.18లక్షలు మంజూరు కాగా వాటితో ఇన్సనరేటర్ (చెత్తను దహనం చేసే యంత్రం)ను కొనుగోలు చేశారు. మాజీ సర్పంచ్ సుమిత్రామోహన్‌రెడ్డి, గండిపేట సొసైటీ సహకారంతో అన్ని హంగులతో డంపింగ్ యార్డును అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌నే ఏర్పాటు చేసి కరెంటు సరఫరా చేయడంతో పాటుగా నీటి వసతి కల్పించారు. వీటి అన్నింటినీ ఉపయోగిస్తూ గ్రామంలో సేకరించిన చెత్త ద్వారా కంపోస్టు ఎరువును తయారు చేయడంలో ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఉచితంగా ఎరువు పంపిణీ

తడి, పొడి చెత్తను వేర్వేరుగా డంపింగ్‌యార్డుకు తరలించిన అనంతరం పొడి చెత్తలో నుంచి ప్లాస్టిక్ వస్తువులు, సీసాలు, ఇనుప ముక్కలు, కాటన్ వస్తువులు వేరు చేసి విక్రయిస్తారు. మిగిలిన పనికిరాని పొడి చెత్తను ఇన్సనరేటర్(చెత్తను దహనం చేసే యంత్రం) ద్వారా కాల్చివేస్తారు. ఇన్సనరేటర్‌లో నుంచి తక్కువ పొగ రాగా, అతి తక్కువ మోతాదులో కార్బన్‌మోనాక్సైడ్ వాతావరణలోకి వెలువడుతుంది. వచ్చిన బూడిదను మట్టిలో కలుపుతారు. ఇక తడిచెత్తలో కొబ్బరి పొడి కలిపి షెడ్లర్ యంత్రంలో వేసి కటింగ్ చేస్తారు. పేస్టులా వచ్చిన దానిని కుప్పలుగా వేసి 35-40 రోజులు ఆరబెడతారు. ఆరిన అనంతరం దానిని జల్లెడ పట్టగా వచ్చిందే వర్మి కంపోస్టు ఎరువు. ఈ ఎరువును విల్లాలు, అపార్టుమెంట్ల వారికి ఉచితంగా అందజేస్తారు.



వర్మి కంపోస్టు ఎరువు

డంపింగ్ యార్డులో తయారు చేసిన ఎరువును గండిపేట వెల్ఫేర్ సొసైటీ వారు మోకిల పల్లె ప్రకృతి వనంలోకి మొక్కలకు అలాగే విల్లాలు, అపార్టుమెంట్లు, ఇళ్లలోని పెరట్లో పెంచే పూల మొక్కలు, కూరగాయలు, గార్డెన్‌ల పెంపకానికి ఉచితంగా అందజేస్తున్నారు. దాన్ని జల్లెడ పట్టగా మిగిలిన దొడ్డు వర్మి కంపోస్టు ఎరువును సమీప రైతులకు ఉచితంగా అందజేస్తున్నారు. ఎలాంటి రసాయనిక ఎరువులు ఉపయోగించకుండా సేంద్రియ ఎరువులు వాడుతూ రైతులు సైతం సత్ఫలితాలను సాధిస్తున్నారు. సేంద్రయ ఎరువుల వినియోగంతో పర్యావరణాన్ని కాపాడటంతో పాటుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. మోకిల పంచాయతీ గండిపేట సొసైటీని పలు గ్రామాల వారు సందర్శిస్తుండటం విశేషం.



వర్మి కంపోస్టు ఎరువు తయారు చేసే ప్లాంటు

తడి, పొడి చెత్త వేర్వేరుగా..

గండిపేట వెల్ఫేర్ సొసైటీ సహకారంతో డంపింగ్ యార్డుకు చెత్త తరలించి వర్మికంపోస్టు ఎరువు తయారు చేస్తున్నారు. ఇళ్లు, అపార్టుమెంట్లు, విల్లాల నుంచి తడి, పొడిచెత్తను వేర్వేరుగా సేకరిస్తారు. చెత్తను ట్రాక్టర్లలో తరలించినందేకు నెలకు వారి నుంచి రూ.100 నుంచి రూ.150 వసూలు చేస్తారు. అలాగే డంపింగ్ యార్డు నిర్వహణకు సైతం వారి వద్ద కొంత రుసుము వసూలు చేస్తారు. అయితే డంపింగ్ యార్డులో తయారుచేసే వర్మి కంపోస్టు ప్లాంటుకయ్యే విద్యుత్ చార్జీలు, ఉద్యోగుల జీతాలు, వారికి అవసరమయ్యే సామగ్రి, వారి బాగోగులను మాత్రం గండిపేట సొసైటీ వారే చూసుకుంటుండడం విశేషం.



తడి చెత్తను ఖాళీ చేస్తున్న కార్మికురాలు

అందరి సహకారంతోనే సాధ్యమైంది



పెద్ద పెద్ద గోతులు తీసిన భూమిని ప్రభుత్వం డంపింగ్ యార్డు కోసం ఇచ్చింది. పంచాయతీ నిధులతో గుంతలను పూడ్చి డంపింగ్ యార్డును అధునాతనంగా తీర్చిదిద్దాం. నిత్యం చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తుండటంతో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడింది. ప్రజల తోడ్పాటు, గండిపేట సొసైటీ వారి సహకారంతో డంపింగ్ యార్డును విజయవంతంగా నిర్వహిస్తున్నాం.

-సుమిత్రా మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్, మోకిల

ప్లాస్టిక్ రహితమే లక్ష్యం



గ్రామంలోని చెత్త సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో గండిపేటలో సొసైటీ, సర్పంచ్‌తో కలిసి పరిశీలించాం. ప్రభుత్వం, పంచాయతీ వారి సహకారంతో డంపింగ్ యార్డును విజయవంతంగా నిర్వహిస్తున్నాం. ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. అలాగే గ్రామస్తులు, అపార్టుమెంట్లు, విల్లాల యజమానులు సహకరించడంతోనే ఇదంతా సాధ్యమైంది.

-వాణీవేణుగోపాల్‌రెడ్డి, గండిపేట సొసైటీ నిర్వాహకురాలు

దొడ్డిదారిన డిప్యుటేషన్

▸ ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో
▸ ఆందోళనలో ఉపాధ్యాయులు
▸ ప్రభుత్వ పారదర్శకతపై అనుమానాలు



రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 25: రాష్ట్రంలో పాఠశాలలు, కాలేజీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు బదిలీలు, డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ (ఓడీ) వంటి వాటిని పారదర్శకంగా నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ పోర్టల్‌ను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఆహ్వానించి వాటిని పరిశీలించడం కోసం ఉన్నతాధికారులతో కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఇందులో కళాశాల విద్యాశాఖ, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి, ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ సభ్యులుగా ఉంటారని, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని ప్రకటించింది. అయితే బదిలీలు, డిప్యుటేషన్, ఓడీ వంటివి పారదర్శకంగా జరుగుతాయని అందరూ ఆశించారు. కానీ దొడ్డిదారిన డిప్యుటేషన్ ఉత్తర్వులు వెలువడుతుండడం పట్ల ఉపాధ్యాయుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

వెంటనే అమల్లోకి ఉత్తర్వులు

తలకొండపల్లి మండలం చుక్కాపూర్ ఎంపీపీఎస్‌లో ఎస్జీటీగా పనిచేస్తున్న పి.శ్రీదేవిని సరూర్‌నగర్ మండలం బొమ్మనగండి ఎంపీయూపీఎస్‌కు డిప్యుటేషన్ మీద పంపిస్తూ డీఈవో పి.సుశీందర్‌రావు ఈనెల 20 ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె ఇక్కడ రెండేండ్ల వరకు కొనసాగుతారని స్పష్టం చేశారు. ప్రతినెలా హాజరు వివరాలను చుక్కాపూర్ ఎంపీపీఎస్ హెడ్మాస్టర్‌కు సరూర్‌నగర్ మండలం ఎంపీయూపీఎస్ హెడ్మాస్టర్ ఇవ్వాలని సూచించారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని వివరించారు. పారదర్శకత అంటే ఇదేనా? అని ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు. దొడ్డిదారిన ఉపాధ్యాయుల డిప్యుటేషన్ ఉత్తర్వులను జారీ చేయడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి. అందరి ఉపాధ్యాయులకు ఒకే విధానాన్ని పాటించాలని, దొడ్డిదారిన జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



డీఈవో సుశీందర్‌రావు జారీ చేసిన ఉత్తర్వు

అక్రమ డిప్యుటేషన్లను రద్దుచేయాలి: ఎస్టీయూ

జిల్లాలో అక్రమంగా జరుగుతున్న డిప్యుటేషన్లను వెంటనే రద్దు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, పాండు రంగారెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవలే ప్రభుత్వం ఎటువంటి పైరవీలకు తావు లేకుండా బదిలీలను పారదర్శంగా నిర్వహించిన తరుణంలో ఇటువంటి డిప్యుటేషన్లకు తెరతీయడం సరైన విధానం కాదని వారన్నారు. జిల్లాలోని తలకొండపల్లి మండలం చుక్కాపూర్ నుంచి సరూర్‌నగర్ మండలానికి డిప్యుటేషన్ ఇవ్వడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించి అర్హులైన వారికి డిప్యుటేషన్లు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇలా దొడ్డిదారి బదిలీలకు ప్రోత్సహించడం మంచిచి కాదన్నారు. అక్రమ డిప్యుటేషన్లను రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

వైభవం.. బోనాల ఉత్సవం



▸ గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధలతో పూజలు
▸ బోనాలతో మహిళల భారీ ర్యాలీ
▸ ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు



ఆమనగల్లులో బోనాల ఊరేగింపు

ఆమనగల్లు, ఆగస్టు 25: ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం బోనాల పండగను వైభవంగా నిర్వహించారు. ఆమనగల్లులో గౌడ సంఘం, రజక సంఘం, ముదిరాజ్ సంఘం, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో కాటమయ్య, మడేలయ్య, మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ బోనాల వేడుక అంబరాన్నంటింది. సాయంత్రం మహిళలు పట్టు వస్త్రాలు ధరించి బోనం కుండలను అందంగా అలంకరించుకొని ర్యాలీగా అమ్మవారి ఆలయాలకు వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో పోతరాజుల విన్యాసాలు, మహిళల పూనకాలు, యువతి, యువలకు కేరింతలు, డప్పు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

కడ్తాల్ మండల కేంద్రంలో..

కడ్తాల్ : మండల కేంద్రంలో బోనాల ఉత్సవానిన ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఈదమ్మ, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ, రజక సంఘం ఆధ్వర్యంలో మడేలయ్య, కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప, నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాయంత్రం వేళ బోనాలతో మహిళలు ర్యాలీగా వెళ్లి అమ్మవారి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వేడుకల్లో నాయకులు, ఉత్సవ కమిటీల నిర్వాహకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, గంప వెంకటేశ్, గూడూరు భాస్కర్ రెడ్డి, యాట నర్సింహ, హన్మనాయక్, యాదగిరిరెడ్డి, బీచ్యనాయక్, చేగూరి వెంకటేశ్, కడారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కడ్తాలలో బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు



మంచాల మండలం జాపాల గ్రామంలో బోనాల వేడుక



తాండూరులో 'సైక్లోథాన్'

సైక్లోథాన్‌లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి



తాండూరు, ఆగస్టు 25: జాతీయ క్రీడోత్సవాలు, క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అఖిల భారత మర్వాడీ యువమంచ్ తాండూరు శాఖ ఆధ్వర్యంలో 'సైక్లోథాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని గంగోత్రి విద్యాలయానికి చెందిన 150మంది విద్యార్థులతో మంచ్ ప్రతినిధులు కలిసి విలియమూన్ చౌరస్తా నుంచి ఇందిరాచౌక్, గంజ్, గాంధీచౌక్, మర్వాడి బజార్, పటేల్ బగీచా మీదుగా గగరాణి గార్డెన్ వరకు చేరుకుంది. ర్యాలీని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహన్ సార్డా మాట్లాడుతూ.. వాతావరణ కాలుష్యంపై ప్రజలకు అవగాహన పెంచడానికి ఈ ర్యాలీని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచ్ అధ్యక్షుడు అనిల్ సార్డా, కార్యదర్శి సచిన్‌రాఠి, కోశాధికారి అరుణ్ సార్డా, సన్ని అగర్వాల్, ఆశిష్ సార్డా, అభిషేక్ అగర్వాల్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







హెడ్‌కానిస్టేబుల్ యాదయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య తదితరులు

హెడ్ కానిస్టేబుల్ యాదయ్యను ఆదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్యే యాదయ్య

రాష్ట్రపతి గ్యాలెంటరీ మెడల్‌కు ఎంపిక..

నాయకులు, గ్రామస్తుల ఘన సన్మానం

చేవెళ్ల, ఆగస్టు 25: పోలీస్ హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. ఇటీవల రాష్ట్రపతి గ్యాలెంటరీ మెడల్‌కి ఎంపికైన హెడ్‌కానిస్టేబుల్ చదువు యాదయ్యను స్వగ్రామమైన చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడలో ఆదివారం మాజీ సర్పంచ్ ఉమ్మెతల భీమయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే యాదయ్య, డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామిలతోపాటు మండల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదయ్య ప్రాణాలను లెక్క చెయ్యకుండా విధి నిర్వహణలో దొంగలను పట్టుకొన్న విషయాన్ని గుర్తుచేశారు. పోలీస్ శాఖలో ఇలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారన్నారు. తన ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చేవెళ్ల నియోజకవర్గం నుంచి రాష్ట్రపతి పతకానికి ఎంపికవ్వడం పట్ల గర్వపడుతున్నట్లు తెలిపారు. యాదయ్య మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజాప్రతినిధులతో పాటు గ్రామస్తులు పెద్దసంఖ్యలో యాదయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, మాజీ జెడ్పీటీసీ మాలతీ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు భీమయ్య, బండారు శైలజా ఆగిరెడ్డి, ప్రభాకర్, రమేశ్‌గౌడ్, యాదయ్య, లావణ్యశంకర్, మధుసూదన్‌గుప్తా, జహంగీర్, మాజీ ఉప సర్పంచ్‌లు జనార్దన్, మండల సీనియర్ నాయకులు రాజేశ్‌బాబు, బండారు ఆగిరెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం, వైభవ్‌రెడ్డి, దేవుని శర్వలింగం, రవీందర్‌రెడ్డి, బాలయ్య, ఆశోక్, శంకరయ్య, అంజయ్య, సత్యయ్య, సురేందర్, నరేందర్, రవి, మల్లేశ్, పెంటయ్య, రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆత్మవిశ్వాసం



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు జవ్వాజీ లింగం

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 25: క్రీడలతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఎదులాబాద్ ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు జవ్వాజీ లింగంముదిరాజ్ తెలిపారు. మండలంలోని ఎదులాబాద్ డీఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్-2024 పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడలతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. బాలబాలికల ఆత్మరక్షణ కోసం తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్రం నుంచి 376 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఆయన ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడల కార్యనిర్వాహక కార్యదర్శి మాస్టర్ హనుమంత్, మాస్టర్ జయంత్‌రెడ్డి, ఎదులాబాద్ కోచ్ గ్యార నాగరాజు, అర్జున్, పి.నాగరాజు, అబ్దుల్లా, నాయకులు బొట్టు లింగం, క్రీడాకారులు పాల్గొన్నారు.

భవిష్యత్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే



ప్రశంసాపత్రం అందజేస్తున్న ఏఐ హెచ్‌వోడీ మల్లికార్జున్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 25: రాబోవు కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ హవా కొనసాగుతుందని అనురాగ్ యూనివర్సిటీ ఏఐ హెచ్‌వోడీ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో ఏఐ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం 'రియాలిటీ రీమేజినేటెడ్ వర్క్‌షాప్' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌లు, జాతీయస్థాయి సదస్సుల్లో పాల్గొని పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రాబోవు కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని గుర్తుచేశారు. నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐ డీన్ విజయ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

28న కీసర జోనల్ స్థాయి క్రికెట్ సెలక్షన్స్

కీసర రూరల్, ఆగస్టు 25: ఈనెల 28న దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని స్వామినారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో కీసర, కాప్రా మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు(బాలురు) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో కీసర జోనల్ స్థాయి క్రికెట్ క్రీడాకారుల సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి ప్రభాకర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 14, 17 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల విద్యార్థులు ఒరిజినల్ బోనఫైడ్, ఆధార్‌కార్డు తీసుకువచ్చి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ పోటీల్లో ఎంపికైన వారికి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు వివరించారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9948263609లో సంప్రదించాలని సూచించారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొడంగల్/కొడంగల్ రూరల్, ఆగస్టు 25: శంకర కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆప్తాలమిక్ వైద్యులు రషీద్, అమిత్‌లు తెలిపారు. స్థానిక అక్షర హైస్కూల్ ఆవరణలో శ్రీసత్యసాయి భజన మండలి కొడంగల్, శంకర కంటి ఆస్పత్రి హైద్రాబాద్ వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 85మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 25 మందికి కంటిలో శుక్లాలు ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కంటిలో శుక్లాలు ఉన్నవారిని ఆపరేషన్ల నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. కంటి వైద్య శిబిరంలో సత్యసాయి భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









హెచ్చరిక లేక ప్రాణాలు హరీ



పూడూరులో నీట మునిగి మృతి చెందిన యువకుడి కోసం గాలిస్తున్న స్థానికులు(ఫైల్)

ప్రమాదకరంగా చెరువులు, కుంటలు

ఈతకు వెళ్లి కొందరు.. చేపల వలలు చిక్కుకొని మరికొందరు మృత్యువాత

లోతు ఎక్కువున్న చెరువులు, కుంటల వద్ద కనిపించని హెచ్చరిక బోర్డులు



చేపల వలలో చిక్కుకుని మృతి చెందిన యువకుడు(ఫైల్)

మేడ్చల్ టౌన్, ఆగస్టు 25 : మండలంలోని పలు చెరువులు, కుంటల వద్ద మృత్యువు ద్వారాలు తెరుచుకుంటోంది. వర్షాల కారణంగా చెరువులు, కుంటల్లో భారీగా నీరు చేరటంతో ఈత కొట్టడానికి వెళ్లి కొందరు.. చేపలు పట్టడానికి వెళ్లి మరికొందరు నీట మునిగి మృత్యు ఒడిలోకి జారుకుంటున్నారు. వర్షాకాలం ఆరంభం నుంచి చెరువులు, కుం టల్లో నీటి మునిగి మృతిచెందిన ఘటనలు పెరుగుతూనే ఉన్నాయి. కాగా, తరచూ జరిగే ప్రమాదాలను అరికట్టడం పోలీసులకు తలనొప్పిగా మారింది. ఇటీవల మండలంలోని పలు గ్రామాలు, మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చెరువుల్లో మునిగి 13 మంది మృతి చెందారు. వారం రోజులుగా కురిసిన వర్షాలకు స్థానిక చెరువుల్లో పెద్దఎత్తున నీరు చేరటంతో స్థానికులు చూసేందుకు వెళుతున్నారు. ఈత కొడుతూ కొందరు.. చేపలు పడుతూ మరికొందరు సందడి చేస్తున్నారు. గుండ్లపోచంపల్లి, మేడ్చల్ పెద్ద చెరువు పరిసరాల్లో ఉన్న కాలనీల్లో ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన వారు నివసిస్తున్నారు. వారికి స్థానిక చెరువు లోతు పట్ల అవగాహన లేక అందులో దిగి నీట మునిగి మృతిచెందినట్లు పోలీసులు చెబుతున్నారు. దీనికి తోడు చెరువులు, కుంటల్లో చేపల కోసం మత్స్యకారులు వలలు ఏర్పాటు చేయడంతో చాలా మంది చెరువులో ఈత కొట్టడానికి వెళ్లి వలలో చిక్కి ప్రాణాలు కోల్పోతున్న ఘటనలూ ఉన్నాయి. పూడూరు గ్రామ పెద్ద చెరువులో నీట మునిగి మృతిచెందని సంతోష్, మురళీగౌడ్ అనే ఇద్దరు యువకులు చేపల కోసం ఏర్పాటు చేసిన వలలో చిక్కుకొని మృతిచెందిన ఘటన ఇందుకు నిదర్శణం.

హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో..

చెరువుల వద్ద ప్రమాదాలు జరిగి స్థానికులు మృత్యువాత పడుతున్నా అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయకపోవటం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువులను చూసేందుకు వచ్చే సందర్శకులకు, బట్టలు ఉతకడానికి, చేపలను వేటాడటానికి, ఈత కొట్టడానికి వచ్చేవారిని అప్రమత్తం చేయటానికి స్థానిక అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవటం కూడా ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. దీనికి తోడు తరచూ ఎక్కువ లోతు ఉన్న చెరువుల వద్ద ప్రమాదాలు జరుగుతున్నా రక్షణ కంచె ఏర్పాటు చేయకపోవటంతో మృత్యువాత పడుతున్నారు.



మేడ్చల్ పెద్ద చెరువు

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



బట్టలు ఉతకడానికి వెళ్లి ప్రజలు నీట మునిగి చనిపోతున్నారు. ఎక్కువ లోతు ఉన్న చెరువుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి. మున్సిపల్ అధికారులు స్పందించి జాగ్రత్త చర్యలు చేపట్టాలి. స్థానికంగా ఉన్న చెరువుల్లో నీట మునిగి మృతి చెందిన ఘటనలు చాలా ఉన్నాయి.

- భాను చందర్, గండ్లపోచంపల్లి

చెరువుల వద్ద కంచె ఏర్పాటు చేయాలి



తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న చెరువుల పరిసరాల్లో కంచె ఏర్పాటు చేయాలి. మత్స్యకారులు చెరువులో వలలు వదిలితే ప్రజలకు తెలియజేయాలి. ఎవరైనా ఈత కొట్టడానికి వెళితే వల చిక్కుకొని ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చాలా ఉన్నాయి.

- సయ్యద్ లాయక్ అలీ, మేడ్చల్



విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ నాయకులు

ఛత్రపతి శివాజీ ఆదర్శనీయుడు

మోమిన్‌పేట్, ఆగస్టు 25: ఛత్రపతి శివాజీ మహారాజ్ అందరికీ ఆదర్శమని, ఆయన చివరి రక్తం బొట్టు వరకూ హిందూ సమాజం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి అని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మోమిన్‌పేట్ మండలంలోని మేకవనంపల్లి గ్రామంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ తన చివరి రక్తం బొట్టు వరకూ హిందూ సామ్రాజ్యం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ప్రతీ ఒక్కరూ శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కో ఆర్డినేటర్ వడ్ల నందు, నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఆశిరెడ్డి, భుజంగరెడ్డి, విగ్రహం, స్థల దాత రామచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, గోవర్ధన్, సంగారెడ్డి, రామకృష్ణారెడ్డి, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు, పలు గ్రామాల హిందూ సంఘాల సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహారాజ్‌పై చర్యలు తీసుకోవాలి



ఏఎస్సై బాల్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న ముస్లిం జేఏసీ నాయకులు

ఆమనగల్లు, ఆగస్టు 25: మహ్మద్ ప్రవక్త, ఆయన కుటుంబంపై మహారాష్ట్రలోని నాసిక్ రామగిరి మహారాజ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామగిరి మహారాజ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసు స్టేషన్‌లో ఏఎస్సై బాల్ రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ గౌడ్‌లకు ఫిర్యాదు చేశారు. మహ్మద్ ప్రవక్తపై ఎవరు అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించబోమని ముస్లిం జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఎవరి మతాలను వారు గౌరవించుకోవాలే తప్ప.. మనసులను గాయపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. విద్వేషాలకు కారణమయ్యే వారిని ప్రభుత్వాలు ఉపేక్షించవద్దని కోరారు. రామగిరి మహారాజ్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముస్లిం జేఏసీ నాయకులు అబ్దుల్ హఫీజ్, అబ్దుల్ ఖలీమ్, బాబా, హనీఫ్, ఫరీద్, ఫిరోజ్, అలీమ్, షాహెద్, మేరాజ్, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ముప్పు.. జర భద్రం



తహసీల్దార్ కార్యాలయం వద్ద పిచ్చిమొక్కలతో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

కొత్తూర్, ఆగస్టు 25: తహసీల్దార్ కార్యాలయం వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదానికి నిలయంగా మారింది. కార్యాలయం వెనుకాల, రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చిన్నపిల్లల చేతికి అందే అంత ఎత్తులో ఉండడం ప్రమాదాన్ని తలపిస్తోంది. కంచె లేకపోవడంతో పాటు, చుట్టుముట్టూ ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు ఉండటంతో ట్రాన్స్‌ఫార్మర్ కనిపించకుండా ఉంది. తహసీల్దార్ కార్యాలయంతో పాటు, ఎంపీడీవో కార్యాలయం, నివాసాల సముదాయం ఈ ప్రాంతంలో ఉండడంతో వాహనాల రాకపోకలతో పాటు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చి వెళ్తుంటారు. రోడ్డు కార్నర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ప్రజలు బిక్కు బిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ ప్రాంతంలోని కాలనీవాసులు ట్రాన్స్‌ఫార్మర్ పక్కనుంచి వెళ్లాలంటే తీవ్ర భయాందోళనకు గురవుతుంటారు. ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది సైతం బిక్కు బిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితి. సంబంధిత శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కంచె ఏర్పాటు చేసి, పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రజలు, స్థానికులు కోరుతున్నారు.

బాబు బిందేశ్వరి ప్రసాద్ సేవలు చిరస్మరణీయం



బాబు బిందేశ్వరి ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

షాబాద్, ఆగస్టు 25 : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన బీసీ నాయకుడు బాబు బిందేశ్వరి ప్రసాద్ సేవలు చిరస్మరణీయమని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పూలే చౌరస్తా వద్ద బాబు బిందేశ్వరి ప్రసాద్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిహార్ 7వ ముఖ్యమంత్రిగా పనిచేసి, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి బిందేశ్వరి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాపోల్ నర్సింహులు, బీజేపీ మండలాధ్యక్షుడు కిరణ్, కురుమ సంఘం మండలాధ్యక్షుడు పాండు, కోశాధికారి జంగయ్య, నాయకులు శ్రీపతి, ఒగ్గు మల్లయ్య, విఠలయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పశువుల పాక కాదు.. పంచాయతీ భవనం



ఎరాన్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనంలో పశువులను కట్టేసిన దృశ్యం

కొడంగల్ రూరల్, ఆగస్టు 25 : పై చిత్రంలో కనిపిస్తున్న దృశ్యం చూస్తే పాకలో పశువులను కట్టేసారు అనుకుంటే పొరపాటే. అది అచ్చంగా గ్రామ పంచాయతీ భవనమే. మండల పరిధిలోని ఎరాన్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతన పంచాయతీ భవన నిర్మాణం కోసం ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరయ్యాయి. భవనం పనులు ప్రారంభించిన సదరు కాంట్రాక్టర్ స్లాబ్ వరకు పూర్తిచేశాడు. బిల్లులు విడుదల కాకపోవడంతో పనులను స్లాబ్ వరకు పూర్తిచేసి వదిలేశాడు. పంచాయతీ భవనం అసంపూర్తిగా ఉండడంతో పక్కనే ఉన్న ఓ కుటుంబం తమ పశువులను ఆ భవనం స్లాబ్ కింద కట్టేశారు.

వైభవంగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, ఆగస్టు 25: మండలంలోని లేమూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ, మైసమ్మ దేవాయాల్లో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. శ్రావణమాసంలో అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించడం గ్రామస్తులకు శుభపరిణామమని అన్నారు. గ్రామస్తులంతా కలిసి అమ్మవార్ల ఆలయాలను నిర్మించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులు ఒగ్గుకథను వినిపించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్‌లు బి.కొండల్‌రెడ్డి, సంజీవరెడ్డి, నాయకులు ఎలుక మేఘనాథ్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, డిల్లీ గణేష్, గుర్వీ జైపాల్, మహేందర్, నారాయణ, అర్జున్, శ్రీధర్, నవీన్, జంగయ్య, గ్రామస్తులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కనుల పండువగా బోనాలు

శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో కందుకూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం బోనాలను వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నేదునూరు, కందుకూరు, దెబ్బడగూడ, బాచుపల్లి, జైత్వారం, మన్యగూడ, పులిమామిడి, లేమూరుతో పాటు మండల కేంద్రంలో పోచమ్మ, మైసమ్మ దేవాలయాలను ముస్తాబు చేశారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఊరేగింపు సందర్భంగా రాత్రిపూట ఇబ్బందులు కలగకుండా పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు అదనంగా విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కె.రామకృష్ణారెడ్డి, ఏనుగు శ్రావణి, యాలాల శ్రీనివాస్, బైరు సదాలక్ష్మి, ఎస్.శమంతకమణి, వత్తుల అనితాశ్రీనివాస్, పరంజ్యోతి, మాజీ వైఎస్ ఎంపీపీ గంగులు శమంతా ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, సురేష్, రాజమ్మ, యాదయ్య, వివిధ పార్టీల నాయకులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



లేమూరులోని ఆలయం వద్ద పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మాజీ ఎంపీటీసీ చొరవతో రోడ్డుకు మరమ్మతులు



చెన్నారెడ్డి గూడ వద్ద రోడ్డుపై మట్టి పోయిస్తున్న గ్రామస్తులు

చౌదరిగూడ, ఆగస్టు 25: రోడ్డుపై గుంతలతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారని మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి రోడ్డుకిరువైపులా మట్టి పోయించి గుంతలను పూడ్చి వేయించారు. ఆదివారం జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిధిలోని చేగిరెడ్డి ఘణాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి సొంత డబ్బుతో చెన్నారెడ్డిగూడ నుంచి చింతకుంట తండా వరకు రోడ్డుకిరువైపులా ఉన్న గుంతల్లో మట్టి పోయించారు. ఈ సందర్భంగా వాహనదారులు, డ్రైవర్‌లు శ్రీనివాస్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు వడ్ల శ్రీనివాస్, యాదగిరి, రాజు, శివారెడ్డి, కుమార్, యాదయ్య, నర్సింహులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదం



పూజల్లో పాల్గొన్న నాయకులు

కడ్తాల్, ఆగస్టు 25: దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి ఎంతగానో దోహదపడుతాయని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు హన్మనాయక్, గూడూరు భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహులు అన్నారు. దైవ, ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగేవారు ఒత్తిళ్లను అధిగమించి ఆనందమయ జీవితాన్ని పొందుతారని తెలిపారు. కడ్తాల మండల కేంద్రంలోని ఈదమ్మ, పెద్దమ్మ, బీరప్ప దేవాలయాలను ఆదివారం సందర్శించి పూజలు నిర్వహించారు. ఆలయాల నిర్వాహకులు నాయకులను సత్కరించి అభినందించారు. వారు మాట్లాడుతూ సన్మార్గంతో ముందుకు సాగేవారు దైవానుగ్రహం పొందుతారని, అన్ని సామాజిక వర్గాలకు ప్రభుత్వం తోడ్పాటునందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు యాదయ్య, కృష్ణయ్య, జంగయ్య, రాములు, శేఖర్, యాదయ్య, సత్యనారాయణ,జంగయ్య, బుచ్చయ్య, రమేశ్, శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, నాయకులు మంగళపల్లి నర్సింహ్మ, చేగూరి వెంకటేష్, బీచ్యానాయక్, పిప్పళ్ల వెంకటేష్, మాలే మల్లేశ్ గౌడ్, బాల్‌రాజ్, అశోక్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రభుత్వ భవనాలు

- నిరుపయోగంగా పాఠశాల గదులు, కమ్యూనిటీ హాళ్లు
- కోట్లాది రూపాయల ప్రజాధనం గంగపాలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



మేడిపల్లిలో శిథిలావస్థకు చేరిన హాస్టల్ బిల్డింగ్



మేడిపల్లిలో శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ భవనం

యాచారం, ఆగస్టు 25: మండలంలోని మేడిపల్లిలో సుమారు రూ.రెండున్నర కోట్ల నిధులతో నిర్మించిన పలు భవనాలు శిథిలావస్థకు చేరాయి. 2009లో ఆనాటి హోం శాఖమంత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన బీసీ హాస్టల్ భవనం నేడు శిథిలావస్థకు చేరుకుంది. దీన్ని రూ.26.5లక్షల నిధులతో నిర్మించారు. ఇందులో ఓ గదిలో నెలనెల పింఛన్లు ఇవ్వడానికి మాత్రమే వినియోగించుకుంటున్నారు. అది ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి.. అందులోకి రావాలంటేనే జనం జంకుతున్నారు. 2001లో ఆనాటి మంత్రి కొండ్రు పుష్పలీల ప్రారంభించిన అంగన్‌వాడీ భవనం నేడు శిథిలావస్థకు చేరుకుంది. ప్రజలకు అనువైన చోట పాఠశాల తరగతి గదులు నిర్మించకపోవడంతో నేడు అవి దేనికీ పనికి రాకుండా పోయాయి. రూ.50లక్షల నిధులతో నిర్మించిన ఈ పాఠశాల భవనాలు శిథిలమవుతున్నాయి. 2011లో సుమారు రూ.32లక్షల నిధులతో నిర్మించిన పాఠశాల గదులను నిర్మించారు. వీటికి తోడు గ్రామంలో పలు చోట్ల కమ్యూనిటీ భవనాలు నేడు వృథాగా పడి ఉన్నాయి. వృథాగా ఉన్న భవనాలను నిరుపేదలు నివాసముండడానికి ప్రభుత్వం అనుమతించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



వృథాగా ఉన్న పాఠశాల భవనం

కొత్త గదుల నిర్మాణాలు చేపట్టాలి

గ్రామంలో మరో నాలుగు చోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మించిన గదులు నిరుపయోగంగా ఉన్నాయి. పాఠశాల ఆవరణలో 1960లో ఎనిర్మించిన పాఠశాల గదులు శిథిలావస్థకు చేరాయి. కాగా, చౌదర్‌పల్లి గ్రామంలో సొసైటీ భవనం పరిస్థితి కూడా అలాగే ఉంది. దాంట్లో తరచూ పాములు సంచరిస్తుండడంతో బిక్కుబిక్కుమని కాలం గడుపుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. వాటికి అధికారులు మరమ్మతులు చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే నందివనపర్తి ఉన్నత పాఠశాల ఆవరణలో 1960లో నిర్మించిన నాలుగు తరగతి గదులు, ధర్మన్న గూడలో మూడు తరగతి గదులు, చింతపట్లలో నాలుగు తరగతి గదులు శిథిలావస్థకు చేరాయి. అధికారులు స్పందించి తక్షణమే శిథిలావస్థకు చేరిన గదులను కూల్చివేసి కొత్త భవనాలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

పూడూరు, ఆగస్టు 25: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గ్రామాల్లో 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని చేపట్టి స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించింది. అయినప్పటికీ గ్రామాల్లో పారిశుధ్య అస్తవ్యస్తంగా ఉంది. దాంతో స్వచ్ఛత పూర్తిగా లోపించింది. గ్రామాల్లో రోడ్ల పక్కన సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం నీరు, మురుగు రోడ్లపై పారుతోంది. అక్కడి నుంచి దోమలు వ్యాపించి డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు దరిచేరుతున్నాయి. సర్పంచుల పదవీకాలం ముగియడంతో కార్యదర్శులతో పాటు సర్పంచ్‌ల స్థానాల్లో ప్రత్యేకాధికారులను నియమించినా ఎక్కడా కూడా సమస్య పరిష్కారం కావడం లేదు. పూడూరు మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో రోడ్లపై వర్షం నీరు, మురుగు ఏకమై పూర్తిగా దుర్వాసన వెదజల్లుతోంది. అక్కడి నుంచే చిన్న పిల్లలు, వృద్ధులు ఆ మురుగునీటి నుంచే రాకపోకలు సాగిస్తారు. సంబంధిత అధికారులు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తిర్మలాపూర్ గ్రామానికి ఎంపీడీవో ప్రత్యేకాధికారిగా ఉన్నారు. మండల ఉన్నతాధికారి ప్రత్యేకాధికారిగా ఉన్న గ్రామమే ఇలా ఉంటే.. మిగతా గ్రామాల పరిస్థితి ఏమిటని, ఎలా ఉంటుందో ఊహించలేకపోతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.

అధికారులకు విన్నవించినా ఫలితం లేదు



పారిశుధ్య సమస్యలపై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి ఉపయోగం లేదు. వర్షం నీరు, మురుగు డ్రైనేజీ సరిగా లేకపోవడంతో మొత్తం రోడ్లపైనే పారుతున్నాయి. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని పారిశుధ్యం, స్వచ్ఛతపై తగిన చర్యలు తీసుకోవాలి.

- వి.రమేష్, తిర్మలాపూర్



తిర్మలాపూర్ గ్రామంలో నిలిచిన వర్షం నీరు



క్రీడాకారులతో పరిగి మునిసిపల్ చైర్మన్ అశోక్

క్రీడాకారులకు మంచి భవిష్యత్

పరిగి, ఆగస్టు 25: క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని పరిగి మునిసిపల్ చైర్మన్ ఎం.అశోక్ అన్నారు. పరిగిలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. క్రీడల పట్ల స్నేహసంబంధాలు పెంపొందుతాయన్నారు. విద్యతోపాటు, క్రీడలకు కూడా ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి హన్మంత్‌రావు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఎస్.భాస్కర్, నాయకులు, క్రీడాకారులు ఆసిఫ్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, రఘు, క్రాంతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

మహేశ్వరం, ఆగస్టు 25: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వంటి మహనీయుల జీవితాలను మనం ఆదర్శంగా తీసుకోవాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. ఆదివారం గట్టుపల్లిలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వాయి పాపన్న చరిత్ర మరువని తెలంగాణ వీరుడని, మొఘలు పాలకులను గడగడలాడించిన తెలుగు తేజం అని కొనియాడారు. పాపన్నగౌడ్ సమాజంలోని అన్ని వర్గాలకూ ఆదర్శప్రాయుడన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ మాజీ చైర్మన్ స్వామిగౌడ్, ప్యాక్స్ చైర్మన్ పాండుయాదవ్, వైస్‌చైర్మన్ డి.వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సుధీర్‌గౌడ్, యాదగిరిగౌడ్, చంద్రయ్య, రాజునాయక్, శ్రీనివాస్, నర్సింహాగౌడ్, ఆంజనేయులు గౌడ్, పర్వతాలు, ప్రభాకర్, సాదత్ పాల్గొన్నారు.


విగ్రహావిష్కరణలో సబితారెడ్డి, పాల్గొన్న నాయకులు

మున్సిపాలిటీ వాసులకు అన్ని సదుపాయాలు కల్పిస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాల్గొన్న నాయకులు

షాద్‌నగర్, ఆగస్టు 25: షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఆదివారం ఏడో వార్డులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తెచ్చిన మున్సిపల్, పంచాయతీరాజ్ చట్టాలతో పాలకవర్గాలకు పూర్తి అధికారాలివ్వ లేదన్నారు. దాంతో పంచాయతీలు, మున్సిపాలిటీలు ఉత్సవ విగ్రహాల్లా మిగిలాయన్నారు. మున్సిపాలిటీలు, పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే నూతన చట్టాలను మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. మున్సిపాలిటీ అధికారులు ప్రజల నుంచి పన్నులు, నిర్మాణాల అనుమతికి ప్రజల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారే తప్ప దానికి తగ్గట్టుగా అభివృద్ధి చేయడం లేదన్నారు. షాద్‌నగర్‌లో డ్రైనేజీ, అంగర్గత రోడ్లు వంటి సౌకర్యాలు కల్పించలేదన్నారు. ఆనంద్ కాలనీ, హైటెక్ కాలనీ, సూర్యకాలనీ, తిరుమల టౌన్‌షిప్ లాంటి కాలనీల అభివృద్ధికి ఇప్పటికే రూ.3కోట్లు కేటాయించానని తెలిపారు. జనాభాకు అనుగుణంగా షాద్‌నగర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఇందుకు మాస్టర్ ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల వరకు గత ప్రభుత్వం రూపొందించిన నూతన మున్సిపల్ చట్టంలో సవరణలు చేపట్టి కౌన్సిలర్లకు అధికారులు కల్పించేలా తమ ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, చెన్నయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, బాలరాజు గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేస్తేనే మంచి ఫలితాలు

పార్టీ అభివృద్ధిలో ముఖ్య నాయకులు భేషజాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. షాద్‌నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో చౌదరిగూడ మండల పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉంటేనే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ఎవరికెలాంటి సమస్య వచ్చినా తన వద్దకు వస్తే పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. పార్టీ అభివృద్ధిలో తోటి మండలాలతో పోటీపడాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజు, మాజీ ఎంపీటీసీలు సత్యనారాయణరెడ్డి, రజిత, ఆంజనేయులు, సలీం, నర్సింహులు, గోపాల్, పాపయ్య పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, నాయకులు

చేవెళ్ల, ఆగస్టు 25 : చేవెళ్ల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల విలేజ్ రోడ్డు బస్టాండ్ నుంచి హనుమన్ ఆలయం వరకు రూ.2కోట్లతో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తామన్నారు. ఇచ్చిన హామీ మేరకు సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాలతిక్నష్టారెడ్డి, మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, నాయకులు యాదయ్య, శ్రీనివాస్, జె.లక్ష్మారెడ్డి, ఎం.లక్ష్మారెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలి


గిరిజన భవన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జైపాల్, నాయకులు

ఆమనగల్లు, ఆగస్టు 25 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయక పనులు నిలిచాయని ఆరోపించారు. ఆమనగల్లులోని సేవాలాల్ ఘాట్ వద్ద రూ.2కోట్లతో నిర్మిస్తున్న గిరిజన భవన్ పనులను ఆదివారం జైపాల్ పరిశీలించారు. కాంగ్రెస్ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. తండాలు, గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టివ్వాలన్నారు. ప్రజాసమస్యలపై, కాంగ్రెస్ హామీల అమలుకు బీఆర్ఎస్ పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంప వెంకటేశ్, అనురాధ, అర్జున్‌రావు, డి.కుమార్, గుత్తి బాలస్వామి, జి.శంకర్, శ్రీను, రమేశ్, ప్రశాంత్, సైదులుగౌడ్, ఖలీల్, వీరయ్య, వెంకటయ్య, సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ బోనాలు


మంచాల: జాపాలలో బోనాలతో ఆలయానికి వెళ్తున్న గ్రామస్తులు

మంచాల/షాబాద్/మాడ్గుల/యాచారం/ఇబ్రహీంపట్నం/ఆమనగల్లు, ఆగస్టు 25: గ్రామాల్లో దేవతలకు శ్రావణమాస బోనాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మంచాల మండలంలో పోచమ్మ ఉత్సవాలను ఆదివారం నిర్వహించారు. జాపాల, ఆగాపల్లి, చెన్నారెడ్డిగూడ, తాళ్లపల్లిగూడ గ్రామాల్లో నిర్వహించిన ఉత్సవాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. షాబాద్ మండలం ముద్దెంగూడ, చందన్‌వెళ్లి గ్రామాల్లో మల్లన్న బోనాలు, సంకెపల్లిగూడలో మైసమ్మ బోనాలు, కుమ్మరిగూడలో మహాకాళి బోనాలను నిర్వహించారు. నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మాడ్గుల మండలం నల్లచెర్వులో కురుమలు బీరప్ప బోనాలను జరుపుకున్నారు. గ్రామ దేవతల ఆలయాలను జలాభిషేకాలు చేసి అలంకరించారు. బీరప్పకు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో రామాంజి, వెంకట య్య, ముత్యాలు, వెంకటయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు. యాచారం మండలం గడ్డమల్లయ్యగూడ, నందివనపర్తి, మేడిపల్లి, చౌదర్‌పల్లి గ్రామాల్లో పోచమ్మ, పెద్దమ్మ, ఈదమ్మల బోనాలు నిర్వహించారు. మహిళలు కొత్తకుండలో బెల్లం, నెయ్యి, తేనె పదార్థాలతో బోనం చేశారు. ఆలయాల్లో నైవేద్యం సమర్పించారు. ఇబ్రహీంపట్నంలో పోచమ్మ బోనాలను నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు ఊరేగింపుగా ఆలయానికి వచ్చి బోనాలను సమర్పించారు. బృందావన్ కాలనీలో నూతనంగా ప్రతిష్ఠించిన సింహవాహన పోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించారు. చెరువు కట్టపై కట్టమైసమ్మకు భక్తులు ఒడి బియ్యం పోసి బోనాలు సమర్పించారు. అలాగే ఆమనగల్లులో గౌడ, రజక, ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో కాటమయ్య, మడేలయ్య, మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే, నాయకులు పాల్గొన్నారు.


కుమ్మరిగూడలో బోనాలతో తరలుతున్న గ్రామస్తులు


ఇబ్రహీంపట్నంలోని బృందావన్ కాలనీలో పోచమ్మ బోనాలు


మాడ్గుల : నల్లచెర్వులో బీరప్ప బోనాల వేడుకలో గ్రామస్తులు


ఆమనగల్లులో బోనాల వేడుకలో ఎమ్మెల్యే కె.నారాయణరెడ్డి


యాచారం : మేడిపల్లిలో బోనాల ఉత్సవాల్లో గ్రామస్తులు


కడ్తాలలో బోనాల వేడుకలో పాల్గొన్న నాయకులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, జీఎల్ఎన్ రెడ్డి, తదితరులు

గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్


ఎమ్మెల్యే నారాయణ రెడ్డితో తండా వాసులు

కడ్తాల్, ఆగస్టు 25 : తీజ్ వేడుకలు గిరిజనుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. గాన్గుమర్ల తండా నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి సత్కరించారు. తండా అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ నెల 29న తండాలో నిర్వహించే తీజ్ వేడుకకు హాజరుకావాలని ఆహ్వానాన్ని అందజేశారు. గాన్గుమర్ల తండాకు నిధులు వెచ్చిస్తానని నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మాజీ సర్పంచ్ హంసమొత్య, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లక్పతి, గోప్యానాయక్, మొత్య, సక్రునాయక్, భాస్కర్, రాజు, హరి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రామస్వామి



చేవెళ్ల, ఆగస్టు 25: సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా చేవెళ్ల మండలానికి చెందిన కె.రామస్వామి ఎన్నికయ్యారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు హన్మకొండలో జరిగిన సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో తనను ఏకగ్రీవంగా ఎంపిక చేశారన్నారు. కార్మిక, కర్షక, రైతు, ప్రజాసమస్యలపై గళమెత్తుతానని, పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. రామస్వామి ఎన్నిక పట్ల నియోజకవర్గ సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన యాదిలాల్



ఆమనగల్లు, ఆగస్టు 25 : టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ అండెకార్ యాదిలాల్ ఆదివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన సమావేశంలో చంద్రబాబును కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను సీఎంకు వివరించినట్లు యాదిలాల్ తెలిపారు.

తంగడ్‌పల్లిలో తాగునీటి కష్టాలు

వ్యవసాయ బోర్ల వద్దకు పరుగులు ● పట్టించుకోని అధికారులు


ట్యాంకర్‌తో నీటిని తెచ్చుకుంటున్న గ్రామస్తులు

చేవెళ్ల, ఆగస్టు 25: అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో నాలుగురోజులుగా తంగడ్‌పల్లిలో నీటి ఎద్దడి నెలకొంది. మిషన్ భగీరథ నీరు రాక ప్రజలకు సమస్య తీవ్రమైంది. పంచాయతీ బోరు ఉన్నా పనిచేయడం లేదు. గ్రామస్తులు సాగు బోర్ల నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. అధికారులు పట్టించుకోక గ్రామస్తులే పంచాయతీ వాటర్ ట్యాంకర్‌ను నింపుకొని ఇంటింటికి సరఫరా చేసుకుంటున్నారు. పంచాయతీ అధికారులు, ప్రత్యేకాధికారులు గ్రామాని కొచ్చి సమస్యలు తీర్చడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వానకాలంలో నీటి సమస్యను ఎప్పుడూ చూడలేదన్నారు. జిల్లా అధికారులు వెంటనే నీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

నీటి ఎద్దడిని నివారించండి

మంచాల, ఆగస్టు 25: తిప్పాయిగూడలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గోరెంకల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో మండల పరిధి తిప్పాయిగూడలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పదిరోజులుగా మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గ్రామంలో బోర్లుకూడా లేక రాజువారీ అవసరాలకు నీటి లభ్యత లేక ట్యాంకర్ నీటిని కొనుక్కొంటున్నారని చెప్పారు. అలాగే డ్రైనేజీ సమస్యతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు యాదయ్య, సుధాకర్, ప్రభాకర్, ఐలయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

షాబాద్, ఆగస్టు 25: షాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 2001-02బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ఆదివారం షాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 22 ఏళ్ల తరువాత అందరూ కలుసుకొని స్కూలు జ్ఞాపకాలు పంచుకున్నారు. వ్యాపార, ఉద్యోగ, కుటుంబాల రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా సమ్మేళనానికొచ్చి సరదాగా గడిపారు. కార్యక్రమంలో టీచర్లు నర్సింహులు, లింగం, యాదగిరి, కుమార్, శ్రీశైలం, రమేష్, పూర్వవిద్యార్థులు సుధాకర్‌రెడ్డి, రాఘవేందర్‌గుప్తా, సంజీవ, రాఘవరెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఘనంగా జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలు


ఆమనగల్లులో కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు/కడ్తాల్/తలకొండపల్లి, ఆగస్టు 25 : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఆమనగల్లులో నిర్వహించారు. బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వేడుకలో పాల్గొన్నారు. డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ అనురాధపత్యానాయక్‌లతో కలిసి జైపాల్ కేక్ కట్‌చేసి పంచారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రుల్లో రోగులు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు జైపాల్‌యాదవ్‌ను శుభాకాంక్షలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నా యకులు కమటం వెంకటయ్య, దోనాదుల కుమార్, గండికోట శంకర్, గుత్తి బాలస్వామి, వస్పుల సాయిలు, సయ్యద్ ఖలీల్, సైదులుగౌడ్, రమేశ్ నాయక్, వెంకటయ్య, ప్రశాంత్ నాయక్, ఎనుముల రమేశ్, సతీష్, విక్రమ్, కోటశ్రీను, డేరంగుల వెంకటేశ్, సురేందర్‌రెడ్డి, కొమ్ము ప్రసాద్ పాల్గొన్నారు. కడ్తాలలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ ఆధ్వర్యంలో జైపాల్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్, దశరథ్‌నాయక్, బావండ్లపల్లి ఆనంద్, గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, బొప్పిడి గోపాల్, వీరయ్య, గంప శ్రీను, మంగళపల్లి నర్సింహ, తులసీరామ్, పంతూనాయక్, లాయక్ అలీ, ప్రియరమేశ్, మంజులచంద్రమౌళి, అంజి, సాయి, ఇర్షద్, శ్రీకాంత్, వినోద్ పాల్గొన్నారు. తలకొండలపల్లి, మండల పరిధి గ్రామాల్లో జైపాల్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. నాయకులు సీఎల్.శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, ముజ్బుర్ రెహమాన్, జయమ్మ వెంకటయ్య, కృష్ణయ్య, శేఖర్, శరత్‌చంద్ర పాల్గొన్నారు.


కడ్తాలలో జైపాల్‌యాదవ్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేటి నుంచి మధురాపురంలో విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు


విగ్రహాల ప్రతిష్ఠాపన కోసం ఏర్పాటు చేసిన వేదిక


నవగ్రహాల ఆలయం

షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 25: ఫరూఖ్‌నగర్ మండలం మధురాపురంలో మూడు రోజుల పాటు కొనసాగే దేవతామూర్తుల ప్రతిష్ఠాపనోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మధురాపురానికి చెందిన మల్కయ్య గారి గోవర్ధన్‌రెడ్డి తన తండ్రి రఘురాంరెడ్డి జ్ఞాపకార్థం నాగులు, శివలింగం, గణపతి, కుమారస్వామి, నందీశ్వరుడి విగ్రహాలను ఏపీలోని ఆల్లగడ్డ నుంచి తెప్పించి ప్రతిష్ఠించబోతున్నారు. విగ్రహాల ప్రతిష్ఠాపనకు వేదిక నిర్మించి, షెడ్డును వేస్తున్నారు. అలాగే గ్రామానికి చెందిన లక్కాపురం హరీశ్వర్‌రెడ్డి ఆంజనేయ ఆలయ ఆవరణలో నవగ్రహ విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. ఇందుకు ఆల్లగడ్డ నుంచే విగ్రహాలను, రాతి ఆలయ నమూనాను తెప్పించి నిర్మాణం చేయించారు. 26న యాగశాలతో ప్రారంభమయ్యే పూజలు బుధవారం విగ్రహాల ప్రతిష్ఠాపనతో ముగుస్తాయి. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు గోవర్ధన్‌రెడ్డి, హరీశ్వర్‌రెడ్డి కోరారు.

ఉత్సాహంగా కృష్ణాష్టమి వేడుకలు


రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు

నందిగామ, అగస్టు 25 : శ్రీకృష్ణాష్టమి వేడుకలను ముందస్తుగా ఆదివారం నందిగామలోని వికాస్ టాలెంట్ స్కూల్లో నిర్వహించారు. చిన్నారుల రాధాకృష్ణుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. భక్తి పాటలకు నృత్యాలు చేశారు. నిర్వాహకులు ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కృష్ణయాదవ్, టీచర్లు కల్పన, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

గోకులాష్టమి ఉత్సవాలకు రాధాకృష్ణ ఆలయం ముస్తాబు


బాలాజీనగర్ తండాలోని కృష్ణాలయం


రాధాకృష్ణుల మూలవిరాట్టు

కడ్తాల్: మండలంలోని బాలాజీనగర్ తండా సమీపంలో ధనరాశి పర్వతంపై గల రాధాకృష్ణ ఆలయం గోకులాష్టమి వేడుకలకు ముస్తాబైంది. ఏటా ఇక్కడ వేడుకలు ని ర్వహిస్తారు. పలు జిల్లాల నుంచి భక్తులు హాజరవుతారు. సోమవారం నుంచి నిర్వహించే వేడుకలకు ఆలయ నిర్వాహకుడు రామవత్ బిచ్యానాయక్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మూడు రోజులు కొనసాగే వేడుకలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వామీజీలు హాజరవుతారని తెలిపారు. చిన జీయర్‌స్వామి పర్యవేక్షణలో ఉత్సవాలు కొనసాగుతాయి. సోమవారం రాత్రి 8గంటలకు డోలోత్సవం, భజన, సాంస్కృతిక కార్యక్రమాలు, తిరుమంజనం, క్షీరాభిషేకం, సుదర్శన యాగం, మంగళవారం ఉట్ల వేడుక, 28న అమ్మవారికి బోనాలు, తీజ్ వేడుకలు ఉంటాయని తెలిపారు.

కొర్వి కృష్ణస్వామి జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న సురేందర్

కందుకూరు, ఆగస్టు 25: ముదిరాజ్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి మహోత్సవ కార్యక్రమంలో కులబాంధవులంతా పాల్గొని విజయవంతం చేయాలని సంఘం యూత్ వింగ్ మండల అధ్యక్షుడు కె.సురేందర్ కోరారు. ఆదివారం సంఘం నాయకులతో కలిసి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోమవారం ఉదయం 11గంటలకు నగరంలోని సికింద్రాబాద్‌లో గల న్యూ బోయిగూడలో గల ముదిరాజ్ భవనంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మహాసభకు మండలం నుంచి ముదిరాజ్ బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు పిట్టల మల్లేష్, యాదగిరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీసంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

కడ్తాల్, ఆగస్టు 25 : మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు ప్యాక్స్ చైర్మన్ గంప వెంకటేశ్ అన్నారు. తెలంగాణ సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. కడ్తాలలోని కాటమయ్య ఆలయం వద్ద ఆదివారం పూజలు నిర్వహించారు. బోనాల పూజల్లో వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాటమయ్య బోనాలలకు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చైర్మన్ వెంకటేశ్ రూ.10 వేలు అందజేశారు. గౌడ సంఘం నాయకులు ఆయనను సత్కరించారు. ఆలయాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు చేయూతనివ్వాలని వెంకటేశ్ కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లేశ్‌గౌడ్, గణేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శివగౌడ్, కేశవులు, శ్రీరాములు, రమేశ్, రాజు, సత్యం, హరీశ్, శేఖర్, అంజయ్య, మహేందర్, నరేశ్, నాగులు పాల్గొన్నారు.


గంప వెంకటేశ్‌ను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

నేడు చేవెళ్లలో గంపజాతర

చేవెళ్ల, ఆగస్టు 25 : నేడు చేవెళ్ల పట్టణ కేంద్రంలో గల ప్రసిద్ధ శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం గంపజాతర ఉత్సవాలను నిర్వహిస్తామని ఆలయ ఫౌండర్ ట్రస్టీ దేవుని వామనాచార్యులు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరిం చుకొని ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది శ్రావణ సోమవారం సంప్రదయ పద్ధతిలో నిర్వహించే గంపజాతర కార్యక్రమాన్ని ఆలయంలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ వేడుక సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నం 3గంటలకు స్వామి వారి గరుడ సేవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులందరు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.